ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 72-77

# మువ్వా కవితా ఛాయలు

డా. జి. వెంకట లాల్
తెలుగు ఉపన్యాసకులు

**స్థూల అంశం**: పదిహేనేళ్ల క్రితం కవిగా, సామాజిక సేవకుడిగా, సాహిత్య పోషకుడిగా, సాహితీవేత్తగా, మంచి మనసున్న మహారాజుగా విన్న పేరు మువ్వ శ్రీనివాసరావు. చాలాసార్లు చూశాను, కలిసాను. కానీ ఆయన ఆకాశమంత కవిత్వాన్ని, సముద్రమంత వ్యక్తిత్వాన్ని అంచనా వేయడం నా విషయంలో పెద్ద సాహసమే. అయినా సాహసిస్తున్నాను. కవి మనసు మనిషిగా అర్థం కాకపోయినా, కవిగా తన వ్యక్తిత్వాన్ని కవిత్వంలో కప్పి పెడతాడు. కావున ఆ కప్పిపెట్టిన కవిత్వాన్ని, తన వ్యక్తిత్వాన్ని విప్పి చెప్పే ప్రయత్నం చేస్తాను. మువ్వా గారి కవిత్వాన్ని విప్పిచెప్పేటంత విమర్శకుడిని కాకపోయినా, ఒక కవితా పిపాసకుడిగా నా వంతు ప్రయత్నం చేస్తాను.

**కీలక అంశాలు:** మువ్వా శ్రీనివాసరావు సాహిత్యం, సమాంతర ఛాయలు కవితా సంపుటి - విశ్లేషణ.

మువ్వా గారి "సమాంతర ఛాయలు" కవితా సంపుటిలో నుండి 5 కవితలు మాత్రమే ఈ వ్యాసంలో విశ్లేషిస్తున్నాను. అవి. 1. క్షతగాత్రం 2. దారితప్పిన కన్ను 3. కాలుతున్న పసితనం 4. ఆకలి కొలత 5. ఆకుపచ్చ కాలుష్యం మొదలైనవి. ఈ ఐదు కవితలు నా హృదయానికి, మువ్వా గారి హృదయానికి పోలి ఉండటం చేత ఈ ఐదు కవితలు మాత్రమే ఎన్నుకున్నాను. వాటిని మాత్రమే విశ్లేషిస్తాను.

"క్షతగాత్రం" కవితలో తన జ్ఞాపకాలను, ఆలోచనలను వాక్యాలుగా ఈ కవితలో చెప్పుకున్నారు. "గణుపులున్న వంట చెరుకును విడిచినట్లు మాటలను విరిచాను" అని తన ఆనందాలను పంచాలన్నచోటా, అర్థం చెప్పాల్సిన చోట, ప్రశ్నించాల్సిన వేళా, వేదన వినిపించేటప్పుడు వాక్యాలను జాగ్రత్తగా వాడానని కవి తన కవితలో వ్యక్తపరిచారు. అవి ఎలా అంటే:

"మనసును మాటల్లో పోసి
అవసరమైనప్పుడు మార్మికత అద్దాను
అవి వంతెనల దాటించాల్సినవి దాటిస్తున్నాయి
మెట్ల వరసల్లా ఎక్కించాల్సినవి ఎక్కిస్తున్నాయి
వీణా తంత్రుల్లా వినిపించాల్సినవి వినిపిస్తున్నాయి
బాణాల సంచుల్లా సంధించాల్సినవి సంధిస్తున్నాయి
ఆయుధాల పొదుల్లా మారి వచన కవిత్వాన్ని వండి వడ్డిస్తున్నాయి"

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 72-77

అని అవి భావాలను పండిస్తున్నాయని, అక్షర కుసుమాలను మాటల మాలలుగా అల్లుకుంటూ, కవితా పంక్తులుగా పేర్చుకుంటూ కవితా దాహాన్ని తీర్చుకుంటున్నాను అని, కవి తన కవితా వస్తువులను ఈ కవితలో వ్యక్తపరిచారు. అలాగే భావం భాస్కరమైనప్పుడు అక్షర ఫిరంగులు లక్షణంగా మ్రోగుతాయి అని, కవిత్వ గంటలు నిత్యం వినిపిస్తూనే ఉన్నాయని, క్షతగాత్ర లోకాన్ని గురించి పాడుతూనే ఉన్నాయని తన క్షతగాత్రాన్ని వినిపించారు.

ఫోర్త్ ఎస్టేట్ అయినా మీడియా ప్రస్తుత పరిస్థితుల్లో ఎలా ఉందో, అలాంటి మీడియాను "దారితప్పిన కన్ను" అనే కవితలో వివరించారు. ఈ కవితలో ఏడు బాణాలతో మీడియాను ప్రశ్నిస్తూ, సమాజంలో వాళ్ళు ఏమి చేయాలో వివరించారు. అవి 1. గుట్టు విప్పాలిప్పుడు 2. గురుతు చేయాలిప్పుడు 3. హెచ్చరించాలిప్పుడు 4. మందలించాలిప్పుడు 5. కనిపెడుతుండాలిప్పుడు 6. అప్రమత్తం కావాలిప్పుడు 7. దృశ్యాలను చేరిపేయాలిప్పుడు అంటూ తన ఏడు ప్రశ్నలనే బాణాలను సంధించారు. ఈనాటి మీడియా దుస్థితిని, వాటి స్థితిగతులను ఈ కవితలో చూపించారు.

మిడియా పోకడను తెలియజేస్తూ, 24×7 బ్రేకులేకుండా బ్రేకింగు న్యూసులు సరఫరా చేస్తుందని, రెప్పలులేని చేపకన్ను వీడిదనీ, కన్నీళ్ళేమాత్రమే కనబడని ఒంటి కన్ను రాక్షసుడు వీడనీ, ఒకే కన్ను ఉన్న శుక్రాచార్యుడిలాగా అరచేతిలో కెమెరా కన్నెట్టుకొని విర్రవీగుతున్నాడనీ, అరికాలులో కన్ను ఉన్న భృగుమహర్షిని అనుకుంటున్నాడనీ, వాసుదేవుని వక్షస్థలంపై తన్నినప్పుడు జరిగిన సంగతి తెలియజేయలిప్పుడు అని, మీడియా గుట్టు విప్పాలిప్పుడు అని తన మొదటి బాణం సంధించారు. పురాతనకాలంలో శుక్రాచార్యుడు, భృగు మహర్షి మొదలైనవారు ఇలాగే వారివారి అహంకారంతో రెచ్చిపోయి, తుదకు వారి పతనానికి వారే కారకులయ్యారు. ఆ సంగతి తెలియజేయవలసిన సమయం, మీడియా గుట్టువిప్పవలసిన సమయం వచ్చిందని సూచించారు.

మీడియా ప్రవర్తనను వివరిస్తూ,

"ఒళ్లంతా కళ్ళు మొలచిన ఇంద్రుడనుకుంటున్నాడు.
త్రిబులెక్స్క్లూజివ్ లు వెలగబెడుతున్నాడు
శివుడు మూడో కన్ను తెరిచినప్పుడు
మాడి మసయిన మన్మధున్ని మరిచినట్లున్నాడు"

అంటూ గురుతు చేయాలిప్పుడు అని తన రెండో భాణం ఛేదించారు.

మీడియా విధివిధానాలను ఎండగడుతూ

"గ్రద్ధ కళ్లేట్టుకొని వీడు చూడాల్సింది చూడక
గమనించాల్సినవి విడిచిపెట్టి
సెలబ్రిటీల బెడ్రూముల్లోకి తొంగి చూస్తుంటాడు"

అంటూ ఇలాంటి మీడియాను హెచ్చరించాలిప్పుడు అని తన మూడవ భాణము సంధించారు. అదేవిధంగా గుడ్లగూబ లాంటి కళ్లేసుకొని చీకటి తెరలమాటున జరిగిన ఉదంతాలను భయానకంగా, అనవసరంగా గుర్తు చేస్తుంటాడు. కావున మండలించాలిప్పుడు అని నాలుగో

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 72-77

బాణం వేశారు. అంతటితో ఆగకుండా కన్నులున్నా వాడకుండా రాడార్ సిగ్నల్స్ ని నమ్ముకున్న గబ్బిలంలా రేటింగ్స్ కోసం కెమెరా కళ్ళను అమ్ముకుంటాడు అని మనం కనిపెడుతుండాలిప్పుడు అని ఐదవ భాణం విసిరారు.

మీడియాతో అప్రమత్తం కావాలిప్పుడు అని ఆరవ భాణము వేస్తూ, "కులం తోలు కప్పుకొని రాజకీయ రంగులేసుకొని, అందరికంటే ముందే ఫస్టాన్ ముసలి కన్నీరు కారుస్తుంటాడు. ఇంటింటికి నిజం చెప్పాల్సిన వాడు వార్తలను వదిస్తుంటాడనీ, మరో సంచలనానికై సరికొత్త టీజర్ భాణము సందిస్తూనే ఉంటాడు" కాబట్టి అప్రమత్తం కావాలి అని గుర్తు చేసారు.

మీడియా విధివిధానాలను చేయజేయవలసిన పనులను గుర్తు చేస్తూ, "దృశ్యాలకు నోళ్లు పెట్టి దుర్మార్గాలను ఆపాల్సినవాడు నిజం నీడల జాడలు పట్టి చరిత్ర కోసం దాయల్సినవాడు అజాగళ స్తనమై అఘోరిస్తున్నాడు. ఫోర్త్ఎస్టేటుగా నిలబడాల్సినవాడు లేపాక్షి ఆలయంలో వేలాడే స్తంభమై ఊరేగుతున్నాడు" అంటూ అలాంటి దృశ్యాలను చెరిపేయాలిప్పుడు అని ఏడవ భాణముతో మీడియాను చీల్చి చెండాడారు.

"కాలుతున్న పసితనం" కవితలో కార్పొరేట్ విద్యను విడనాడాలని, కార్పొరేట్ విద్యలో పేద విద్యార్థుల స్థితిగతులను చక్కగా పిల్లల చేత చెప్పించారు.

"అయ్యా నాతో చదివే
జానెడు బెత్తెడు లేని పోరగాడు
నీకు బాబు గారా?
ననుగన్న నీవు
వాడికి ఏరా పోరా గాడివా?
నాకొద్దీ పైసల బడి
అక్కడన్నీ అబద్ధాలే
మా అందరి
చొక్కా గుడ్డలే ఒకటి
లోన మనసులంతా వేరు"

అంటూ పైసల బడిలో బీద పిల్లలు పసిగట్టిన వాస్తవాలను తెలియజేశారు. పెద్దవాళ్ళది రోజుకో రుచి మరిగిన లంచ్ బాక్స్, పేద విద్యార్థులదేమో రోజు తినే తిండి ఉంటుందనే వాస్తవాన్ని తెలియజేశారు

ఇలాంటి పైసల బడిలో చదువు నాకొద్దని అలాంటి బడిలో చదివే కన్నా ఆకలి అయినప్పుడల్లా అరచేతిలో అమ్మ ఇచ్చే ముద్రలు చాలని విద్యార్థి తన మనోగతాన్ని తెలియజేసిన తీరు చాలా చక్కగా కార్పొరేట్ విద్యను ఉన్నది ఉన్నట్లుగా చిత్రించారు.

"ఆకలి... కొలత" అనే కవితలో మరో జన్మంటూ ఉంటే మనిషిలా పుట్టాలనుకోవడం లేదని చెప్పారు. ఇందులో ఆకలి వల్ల అలమటించే తిండి లేని వారి స్థితిగతులను కళ్ళకు కట్టినట్లు చిత్రించారు.

తిండిలేని బాల్యాన్ని చిత్రిస్తూ,

"పప్పు నెయ్యి పరమాన్నం... అన్నీ
మనసు కంచంలోనే వేసుకునే వాళ్ళం

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 72-77

అమ్మ చక్కిలిగిలి పెడితే నవ్వుకునే వాళ్ళం"

అని అందరూ అనుభవించిన చక్కని తన, మన అనుభవాలను వివరించారు.

తిండికి గతిలేని వారి గురించి చిత్రిస్తూ,

"గంజి గటక తప్ప
ఏమీ ఎరగని వాళ్ళం
చద్దన్నమే రోజూ ఫలహారం
గోడ్డు కారమే మాకు గొప్ప విటమిన్లూ, ప్రొటీన్లు....
ఏరుకొన్నవో ఎవరో పారేసుకున్నవో
పుచ్చువో పచ్చివో తప్పితే
పండ్ల రుచి ఎరుగం
రుచి మరచిన నాలుక కసలే తెలియదు
మలితిప్పే ఆకలి మంటలు
మలిపెందుకు నీళ్ళు దొరకవు
మనసెంత ఊరినా నాలుకకు తడి తెలియదు".

మరోచోట, "మిగతా జంతువులకు మల్లే
సహజాత సంతోషాలు దొరకవు
సహజ మరణాలు ప్రాప్తించవు"

ఇది వాస్తవ చిత్రణ. కవి ఎంతో, ఎన్నో జీవితాలను చూసి, చలించి చిత్రించిన భావవ్యక్తీకరణ.

ముగింపులో "ఆకలి చావులు కావట మావి, అసలవి లేనే లేవట మరో జన్మంటూ ఉంటే మళ్ళీ మనిషిగ పుట్టాలని మాత్రం లేదని "ఆకలి కొలతలు" అనే కవితలో ఆకలితో అలుమటించే వాళ్ల మనోగతాన్ని చిత్రించారు.

మానవ సమాజాన్ని, అలాగే ఈ సమస్త భూగోళాన్ని పట్టిపీడిస్తున్నసమస్య కాలుష్యం. దీన్ని "ఆకుపచ్చ కన్నీరు" కవితలో చిత్రించారు. ఈ కవితలో "గాలి రక్త కణాల శాతాలు మారి, నవరంధ్రాల వేణువులో అపస్వరాలు దొర్లుతున్నాయనీ, ఓజోన్ వలువ వూడి విలపిస్తూ వుందనీ, ఋతురాగం ఆగిపోయి బతుకంతా ఆగమయ్యి నీళ్ల అక్షింతలు ఆకాంక్షలయ్యాయి అని కాలుష్యం ఏవిధంగా పేరుకుపోయిందో తెలియజేశారు.

"ఉత్తరాయణ దక్షిణాయణ
పట్టింపులు లేవిప్పుడు
అంతా రసాయనమే
పంచ భూతాలు
కాలుష్య భూతం చేతుల్లో చిక్కి
వెక్కి వెక్కి ఏడుస్తూ,
ఆకుపచ్చ కన్నీరు కారుస్తున్నాయి"

అంటూ భూగోళం, మానవ సమాజం కాలుష్య కోరల్లో చిక్కుకున్నదనీ వేదన చెందారు.

**ముగింపు:** మువ్వా శ్రీనివాసరావు గారి కవితా వస్తువులు అన్నీ సమాజంలో ఉన్న, సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలే. ఇందులో కవి యొక్క తిరిగిరాని జ్ఞాపకాలను, కవి చవిచూసిన

అనుభవాలను తన కవితలో చిత్రించారు. అదేవిధంగా సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్య ఆకలి, పేదరికం, దారిద్రం. వీటిని చక్కగా తన కవితలో చూపించారు. అదేవిధంగా కార్పొరేట్ విద్యలో ఉన్న మతలబు కూడా, చాలా జాగ్రత్తగా పరిశీలన చేసి, తన కవితలో చూపించారు. కాలుష్యం భూగోళాన్ని ఎలా నాశనం చేస్తుందో, తన కవితలో చూపించారు.

ఈ పరిస్థితులన్నింటికి కారణమైన సమస్యలను ప్రజలకు అందించి, ప్రజలను మేల్కొల్పవలసిన, చైతన్య పరచవలసిన మీడియా ఇప్పుడు ఏరీతిగా మారిందో, ఆ మీడియా ఎలా దారి తప్పిందో తన కవితలో ఎండగట్టి, మీడియా చేయవలసిన పనులను కూడా సూచించారు. ఇది పరిణితి చెందిన కవి లక్షణం. పరిణితి చెందిన కవులు ఒక సమస్యను వస్తువుగా తీసుకుని ఆ సమస్యకు పరిష్కార మార్గాన్ని కూడా సూచించాలి. కావున ఇందులో మువ్వా శ్రీనివాస రావు గారు సఫలీకృతలయ్యారు.

మువ్వా శ్రీనివాస రావు గారు చాలా పేరు పొందిన కవి. మంచి మంచి సామాజిక సమస్యలను తీసుకొని కవితలు రాశారు. అలాగే చాలా సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా చూపించారు. అతని కవితామార్గం అనంతం. తన కవిత్వం చెరుకు మోపు లాంటిది అయితే అందులోని ఐదు చెరుకు గడలను (కవితలను) మాత్రమే ఈ వ్యాసంలో చెప్పే అవకాశం దొరకడం నా అదృష్టం.

**ఆధార గ్రంథాలు:**

అనితరుడు మువ్వా శ్రీనివాస రావు కవితాంతరంగ విశ్లేషణలు @ 366, ఖాదర్ మొహియుద్దీన్, మువ్వా
పద్మావతి రంగయ్య ఫౌండేషన్, ఖమ్మం, 2023.
సమాంతర ఛాయలు, సాహితీ మిత్రులు, ఖమ్మం, నవోదయ బుక్ హౌస్ , విజయవాడ, 2013.
వైరాయణం, మువ్వా శ్రీనివాస రావు, మువ్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్, ఖమ్మం, 2020.
వాక్యంతం, మువ్వా శ్రీనివాస రావు, మువ్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్, ఖమ్మం, 2015.

*****

ISSN:3048-5908 Impact Factor:3.63(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-1, Issue-2, (Oct-Dec), 2024, pp. 72-77